తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జూన్ 22, 2025 | సంపుటి-1 సంచిక-192 పేజీలు- 13
The Largest Readers Local Digital Daily

# సెలవుల్లో ఖేడ్ కార్మిక శాఖ అధికారి

## ఉన్నతాధికారుల విచారణకు ఆదేశాలు

నారాయణఖేడ్ కార్మిక శాఖ కార్యాలయంలో లంచం లేనిదే పని జరగడం లేదనే విషయంలో ఉన్నతాధికారులు కార్మిక శాఖాధికారిని సెలవుల్లోకి పంపి ఉన్నతాధికారులు విచారణకు ఆదే! శించారు. ఈనెల 20న సిరి దినపత్రికలో లంచం.. సర్కార్ ఆఫీసులో లాంఛనం ! పచ్చ నోటు లేకుండా పక్కకు కదలని ఫైల్.. అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు నారాయణఖేడ్ కార్మిక శాఖ అధికారి గిరిరాజును సెలవుల్లో పంపించి ఉన్నత అధికారులు విచారణకు ఆదేశించారు.

నారాయణఖేడ్, (సిరి న్యూస్)




4






నారాయణఖేడ్ కార్మిక శాఖాధికారి







# పథకాల ఎగవేతలే కాంగ్రెస్ మార్వా!

### ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. కోతల రేవంత్ రెడ్డి

- ఓట్ల కోసమే రైతుబంధు ఇస్తున్నారు...
- పటాన్‌చెరు రైతులకు అన్యాయం చేస్తే రింగు రోడ్డు ధర్నా, వంటావార్పు
- పప్పుధాన్యాలకు, మిల్లెట్స్ కు తేడా తెల్వదు
- సీఎం కుర్చీ ఇజ్జత్ తీస్తున్న రేవంత్‌రెడ్డి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- జిన్నారంలో రైతు భరోసాపై బీఆర్ఎస్ భారీ ఆందోళన

రైతులందరికి రైతు భరోసా ఇస్తామని మాట ఇచ్చి పటాన్‌చెరు నియోజకవర్గంలోని రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి అన్యాయం చేశారని, కేసీఆర్ అమలు చేసిన పథకాలకు కోత పెడుతూ కోతల రేవంత్‌రెడ్డిగా మిగిలారని బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు దుయ్యబట్టారు. జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పటాన్ చెరుపై పగబట్టడంలో అర్థం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా ఇస్తామంటూ.. పటాన్ చెరు, మేడ్చల్ వారికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. రెండు లక్షలమంది పైగా రైతులను అన్యాయం చేస్తూ.. అర్హులైన వారికి పించన్లకోత, అన్ని పథకాలలో కోతలు పెట్టి ఎగవేత పెట్టిన రేవంత్ రెడ్డిని విడిచేది లేదన్నారు. రైతుబంధు రాని రెండు లక్షల మంది రింగురోడ్డు ఎక్కి ఉద్యమిస్తే రేవంత్ రెడ్డి గుండెలు అదరాలన్నారు.

సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

3



## ఆకట్టుకున్న రప్పా.. రప్పా ఫ్లెక్సీ

- పుష్ప సినిమా డైలాగ్ తో రప్పా..రప్పా 3.0 లోడింగ్ ప్లకార్డు
- బీఆర్ఎస్ మహా ధర్నాలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు

3














# యోగా దినచర్యలో భాగం కావాలి

### ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఉమ్మడి మెదక్ జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, యోగా టీచర్లు, ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే అది యోగాతోనే సాధ్యమన్నారు.

5

- ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా సువర్ణ అవకాశం
- పటాన్ చెరు చరిత్ర లోనే అతిపెద్ద యోగా డే వేడుకలు
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




# భూసార పరీక్ష.. రైతులకు రక్ష..

## పత్తాలేని మట్టి నమూనాల సేకరణ

## మట్టి నమూనాలు సేకరించాలి: రైతులు

**గుమ్మడిదల, జూన్ 21 (సిరి న్యూస్) :** మనిషి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి వైద్యులను సంప్రదిస్తాం వారి సూచనల మేరకు పలు రకాల వైద్య పరీక్షలు చేసుకుంటాం లోపాలు ఉంటే అవసరమైన మందులు వాడి ఆరోగ్యంగా ఉండేందుకు ప్రయత్నిస్తాం. మనిషి ఆరోగ్యం లాగే రైతులు భూమిలోని పోషకాల గురించి విధిగా తెలుసుకోవాలి అందుకు

భూసా ర పరీక్షలు నిర్వహించి నేల పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలి. తద్వారా భూమి స్వరూపం లోపాలను గుర్తించి అవసరమైన పోషకాలను అందించవచ్చు. భూమిలో పోషకాలు తగినంత ఉన్నప్పుడే పంట నాణ్యతగా ఉండడంతో పాటు అధిక దిగుబడి పెరుగుతుంది. ప్రస్తుతం మట్టి నమూనాల సేకరణ పద్ధతి అనేది మాయమైనదని రైతులపై ప్రభుత్వాలు చిన్నచూపు చూపుతూ గాలికి వదిలేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మట్టి నమూనాలను సేకరించి అధిక దిగుబడి ఇచ్చే విధంగా రైతులను ఆదుకోవాలని అధికారులను రైతులు కోరుతున్నారు. రైతులకు భూసార పరీక్షలపై అవగాహన లేకపోవడం వల్ల అన్నదాతకు ప్రతిఏటా నష్టం జరుగుతుందని కేవలం ఒకే పంటను వేసుకోవడం వల్ల పంట మార్పిడి పద్ధతిని అవలంబించలేని పరిస్థితి వల్ల రైతులు ఆశించిన స్థాయిలో పంట దిగుబడి సాధించలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. మట్టిని పరీక్షించుకొని నేల స్వభావాన్ని అందులోని లోపాలను గుర్తించి వాటికి అనుగుణంగా పంటలను సాగు చేయడంతో పాటు ఎరువులను పోషకాలు అందించాలని ఎవరు చెప్పడం లేకపోవడం వలన ఒకే రకమైన పంటలను సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు ఏడాదికి ఒకసారి అయినా తన భూమిలోని మట్టిని పరీక్షించుకోవాలి. ఆ భూమిలో నాలుగు దిక్కుల వి ఆకారంలో ఒక అడుగు లోతు గుంత తవ్వి మట్టిని సేకరించాలి భూమిలో ఇలా నాలుగు దిక్కుల మట్టిని సేకరించి ఒక దగ్గరకు చేర్చాలి. దగ్గరకు చేసిన మట్టిని నాలుగు భాగాలుగా చేసి అందులో రెండు భాగాలను పరీక్ష కేంద్రానికి పంపాలి వచ్చిన ఫలితాన్ని వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలకు చూపించాలి వారి సలహాల మేరకు పోషకాలను అందిస్తే తప్పకుండా పంట దిగుబడి పెరిగి నాణ్యత ఉంటుంది. రైతులకు అవగాహన లేకపోవడం మూలాన భూసార పరీక్షల్లో మాత్రం చేయించుకోలేకపోతున్నారు.




### భూసార పరీక్షలు చేయండి
### రైతు, కాశ బోయిన ఆంజనేయులు



పంట దిగుబడి రావాలంటే తప్పకుండా మట్టి నమూనా సేకరించి పరీక్షలు చేయాలని రైతు కాశ బోయిన ఆంజనేయులు కోరారు. ప్రతి ఏటా ఒకే పంటను సాగు చేయడంతో నష్టాలు వస్తున్నాయని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించి భూసారం పరీక్షలు చేసినట్లయితే ఆశించిన స్థాయిలో దిగుబడిని సాధిస్తామని కోరారు.

### ఆరు సంవత్సరాలుగా సేకరణ లేదు
### నంద్యాల విష్ణువరన్ రెడ్డి
### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం
### చైర్మన్ గుమ్మడిదల




గత ఆరు సంవత్సరాలుగా మట్టి నమూనా సేకరణ చేయడం లేదని నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. గతంలో ప్రతి ఏటా సేకరించే వారిని ప్రస్తుతం సేకర ణ లేకపోవడం మూలాన రైతులు దిగుబడులను సాధించలేకపోతున్నారని తెలిపారు. ఇకనైనా అధికారులు భూసార పరీక్షలు చేయాలని ఆయన కోరారు.

### అవగాహన కల్పించాలి : రైతు మద్దెటి బాలరాజ్



భూసార పరీక్షలు నిర్వహించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని రైతు మద్దెటి బాల్ రాజ్ కోరారు. రైతులకు ఉపయోగకరమైన ఇలాంటి మట్టి నమూనా సేకరణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన కోరారు.





# పథకాల ఎగవేతలే కాంగ్రెస్ మార్పా!

## ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. కోతల రేవంత్ రెడ్డి

- ఓట్ల కోసమే రైతుబంధు ఇస్తున్నారు...
- పటాన్‌చెరు రైతులకు అన్యాయం చేస్తే రింగు రోడ్డు ధర్నా, వంటావార్పు
- పప్పుధాన్యాలకు, మిల్లెట్స్ కు తేడా తెల్వదు
- సీఎం కుర్చీ ఇజ్జత్ తీస్తున్న రేవంత్‌రెడ్డి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- జిన్నారంలో రైతు భరోసాపై బీఆర్ఎస్ భారీ ఆందోళన

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (సిరి న్యూస్):** రైతులందరికి రైతు భరోసా ఇస్తామని మాట ఇచ్చి పటాన్‌చెరు నియోజకవర్గంలోని రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి అన్యాయం చేశారని, కేసీఆర్ అమలు చేసిన పథకాలకు కోత పెడుతూ కోతల రేవంత్‌రెడ్డిగా మిగిలారని బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు దుయ్యబట్టారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్, పటాన్చెరు బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు అంబేద్కర్ విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదని.. కోతల రేవంత్ రెడ్డి అని విమర్శించారు. రేవంత్ రెడ్డి పటాన్ చెరుపై పగబట్టడంలో అర్థం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా ఇస్తామంటూ.. పటాన్ చెరు, మేడ్చల్ వారికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. రెండు లక్షలమంది పైగా రైతులను అన్యాయం చేస్తూ.. అర్హులైన వారికి పించన్లకోత, అన్ని పథకాలలో కోతలు పెట్టి ఎగవేత పెట్టిన రేవంత్ రెడ్డిని విడిచేది లేదన్నారు. బీఆర్ఎస్ హాయంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చామని, రేవంత్ రెడ్డి హయాంలో విద్యుత్ కోతలు తప్పడం లేదన్నారు. రైతు బంధు ఎగవేత దారుణమని, రైతులకు బాకీ పడ్డ పైసలు ఇవ్వకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓట్ల రూపంలో వాతలు పెడతారని హెచ్చరించారు. కేసీఆర్ హాయాంలో ఆకాశాన్నంటిన భూముల ధరలు, రేవంత్ పాలనలో ఢమాల్ అయ్యాయన్నారు. రైతుబంధు రాని రెండు లక్షల మంది రింగురోడ్డు ఎక్కి ఉద్యమిస్తే రేవంత్ రెడ్డి గుండెలు అదరాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పరువును తీస్తున్నాడని, బనకచర్ల ఏడుందో ముఖ్యమంత్రికి తెలియకపోవడం సిగ్గుచేటన్నారు.



### నిలదీసినందుకే కౌశిక్‌రెడ్డిపై కేసులు...

రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తున్నాడని, సైకోలా ప్రవర్తిస్తున్నాడని హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి తప్పులను ఎత్తి చూపించినందుకు ఓర్వలేక కౌశిక్ రెడ్డిని రాత్రికి రాత్రి అక్రమ కేసుల్లో ఇరికించారన్నారు. కేసీఆర్, కేటీఆర్ లపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టుడు తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని అన్నారు. అందాల పోటీలు పెట్టి అసభ్యకరంగా ప్రవర్తించి రాష్ట్ర పరువు తీశారు. కేసీఆర్ పేరు లేకుండా రేవంత్ రెడ్డి ఎక్కడైనా మాట్లాడుతున్నడా అని హరీశ్ రావు అన్నారు. గుమ్మడిదల మండలంలోని సర్వేనంబర్ 109 విషయంలో రైతులకు అండగా ఉంటామన్నారు. అనతరం సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ దేవదాసు, వ్యవసాయ శాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డిలకు బీఆర్ఎస్ నాయకులు రైతు భరోసా ఇవ్వాలని వినతి పత్రాలను అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మి రెడ్డి, మాణిక్ రావు, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, గుమ్మడిదల మండలం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జిన్నారం మండలం అధ్యక్షుడు రాజేష్,గుమ్మడిదల మండలం అధ్యక్షడు ప్రభాకర్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## ఆకట్టుకున్న రప్పా.. రప్పా ఫ్లెక్సీ

- పుష్ప సినిమా డైలాగ్ తో రప్పా..రప్పా 3.0 లోడింగ్ ప్లకార్డు
- బీఆర్ఎస్ ధర్నాలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు

**జిన్నారం, జూన్ 21 సిరి న్యూస్:** జిన్నారం మండల కేంద్రంలో శనివారం జరిగిన బీఆర్ఎస్ రైతు భరోసా ఆందోళన కార్యక్రమంలో పుష్ప సినిమాలోని డైలాగుతో కూడిన ఫ్లెక్సీ అందరినీ ఆకట్టుకుంది. పటాన్ చెరు నియోజకవర్గంలోని రైతులకు రైతు భరోసా రాకపోవడంతో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్యేలు సునితారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింత ప్రభాకర్, మాణిక్ రావు హాజరయ్యారు. కాగా ఈ సభలో బీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు ప్రదర్శించిన 2028లో రప్పా...రప్పా 3.0 లోడింగ్ అనే ప్లకార్డు వైరల్ అయ్యింది. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని.. రైతుల జోలికి వస్తే పుష్ప సినిమాలో మాదిరిగా రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సూచిస్తూ ఈ ప్లకార్డు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది.







లంచం.. సర్కార్ ఆఫీసుల్లో
లాంచనం!
పచ్చ నోటు లేకుంటే
పక్కకు కదలని ఫైల్
• నారాయణఖేడ్ లేబర్ ఆఫీసులో లంచావతారులు
• దృష్టి పెట్టని ఏసీబీ అధికారులు
• అధికారిని నిలదీసిన

లంచం.. సర్కార్ ఆఫీసుల్లో
లాంచనం!
పచ్చ నోటు లేకుంటే
పక్కకు కదలని ఫైల్
• నారాయణఖేడ్ లేబర్ ఆఫీసులో లంచావతారులు
• దృష్టిపెట్టని ఏసీబీ అధికారులు
• నష్టపోతున్న కార్మికులు
• అధికారిని నిలదీసిన నాయకులు, లబ్ధిదారులు

# సెలవుల్లో ఖేడ్ కార్మిక శాఖ అధికారి

సిరి ఎఫెక్ట్

## ఉన్నతాధికారుల విచారణకు ఆదేశాలు

**నారాయణఖేడ్, జూన్ 21 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ కార్మిక శాఖ కార్యాలయంలో లంచం లేనిదే పని జరగడం లేదనే విషయంలో ఉన్నతాధికారులు కార్మిక శాఖాధికారిని సెలవుల్లోకి పంపి ఉన్నతాధికారులు విచారణకు ఆదే! శించారు. ఈనెల 20న సిరి దినపత్రికలో లంచం.. సర్కార్ ఆఫీసులో లాంఛనం ! పచ్చ నోటు లేకుండా పక్కకు కదలని ఫైల్.. అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు నారాయణఖేడ్ కార్మిక శాఖ అధికారి గిరిరాజును సెలవుల్లో పంపించి ఉన్నత అధికారులు విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నారాయణఖేడ్ కార్మిక శాఖ అధికారి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాల్సింది పోయి ప్రతి పనికి ముడుపులు అడగడమే కాకుండా అందుబాటులో ఉండకుండా నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. ఎవరైనా నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతుండడంతో విసిగిన లబ్ధిదారులు ఈనెల 19న ఆయనను కార్యాలయంలో నిలదీశారు. అంతేకాకుండా నాయకులను ఆశ్రయించడంతో వారు కూడా ఆయనను నిలదీశారు. ఈ విషయం సిరి పత్రిక ద్వారా తెలుసుకున్న ఉన్నతాధికారులు ఆయనను దీర్ఘకాలిక సెలవుల్లో పంపించారు. ఈ విషయమై కార్మిక శాఖ ఉప కమిషనర్ రవీందర్ రెడ్డిని సిరి వివరణ అడిగి తెలుసుకోగా ఖేడ్ కార్మిక శాఖ అధికారి గిరి రాజును సెలవు పై పంపించామని, ఆయనపై వచ్చిన ఆరోపణలపై ఉన్నత అధికారులు విచారణకు ఆదేశించారని, అప్పటి వరకు ఇతర అధికారిని నియమిస్తున్నామని తెలిపారు.




# సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్యను కలిసిన ఎమ్మెల్యేలు

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి.ప్రావీణ్య ను ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలసి కలెక్టర్ కు పుస్తకాలను అందజేసి ఎమ్మెల్యే లు అభినందనలు తెలిపారు. నియోజకవర్గాల స్థితిగాతుకపై చర్చించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు ఉన్నారు.




# భగీరథ నీరు వృథా



- భగీరథ పైప్ లైన్ లీక్
- నిత్యం పర్యవేక్షణ చేసే అధికారులు

**హత్నూర, జూన్ 21 (సిరి న్యూస్) :**గ్రామాల్లో పంచాయతీ నల్ల లు రెండు లేదా మూడు రోజులకు రావడం అదే గొప్ప, పలుచోట్ల క్యాన్లను కట్టుకొని తెచ్చుకుంటున్న పరిస్థితి కూడా ఉంది . గ్రామాల్లో డ్రమ్ములల్లా నీళ్లు పోసుకుని చాలా పైలంగా, జాగ్రత్తగా వాడుకుంటారు. ఈ సమయంలో చూడండి ఇక్కడ ఏమవుతుంది లీకేజ్ అయ్యి నీరు మొత్తం కారి నీళ్ల మడుగు అయ్యి నీళ్లకుంటలా మారింది. గ్రామలో రోడ్డుపై బిందెలతో తీసుకొని ప్రజలు రోడ్డు అడ్డంగా నిలబడ్డ రోజులు కూడా ఉన్నాయి. ఒకవైపు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అధికారుల పర్యవేక్షణ కొరవడి వృధాగా పాలవుతుంది మిషన్ భగీరథ నీరు. సంగారెడ్డి నుండి నర్సాపూర్ కి వెళ్లే రహదారిలో హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తా సమీపంలో నస్తీపూర్ గ్రామ శివారులో గల లోటస్ చాక్లెట్ పరిశ్రమ ఇరువు పక్కన ఉన్న రోడ్డుకు అనుకొని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అయ్యి నిలువ ఉండి నీటి గుంత చిన్న కుంటల మారిం ది . అంతేకాకుండా దౌల్తాబాద్ గ్రామం ఎల్లమ్మ తల్లి గుడి ముందు సమీపంలో ఎరుకలి బస్తి దగ్గర మంగాపూర్ రోడ్డుకు పయిప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది. ఒకవైపు ప్రభుత్వం నీటి కొరకు ఎంతో శ్ర మిస్తూ పథకాలు ప్రవేశపెట్టిన, అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం క్షేత్రస్థాయిలో సరఫరా చేసే విధానాన్ని పరిశీలించవలసిన సిబ్బంది ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా నీటిని వదలడంతో , భగీరత పైప్ లైన్ ద్వారా ఓవర్ ఫ్లో అయినా నీటి నీ చూసి చూడకుండా ఉండడం ,ఇది కాకుండా గ్రామాల్లో వాటర్ ట్యాంక్ కులు నిండి పై నుండి ఓవర్ ఫ్లో అయి వృధా పోతున్న నిలిపివేయక పోవడం . పలుచోట్ల పైప్లైన్ లు పగిలి వృధాగా పోతున్న పట్టించుకోక పోవడం. దీనివల్ల ప్రజలకు నీటి సమస్యలు ఎదురవుతాయి. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతిని ధులు స్పందించి మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.











# యోగా దినచర్యలో భాగం కావాలి

- ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా సువర్ణ అవకాశం
- పటాన్ చెరు చరిత్రలోనే అతిపెద్ద యోగా డే వేడుకలు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- హాజరైన విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు
- 2 గంటల పాటు నిర్విరామంగా యోగా విన్యాసాలు
- యోగా విశిష్టతను తెలిపేలా యోగా భంగిమలు

**పటాన్ చెరు, జూన్ 21 (సిరి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్ చెరు చరిత్రలోనే మొట్ట మొదటిసారి వేలాదిమందితో కలిసి సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6:30 నుండి 09:00 గంటల వరకు పతాంజలి యోగ సమితి శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగా భంగిమలు ప్రదర్శిస్తూ.. ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను తమ ఆసనాల ద్వారా వివరిస్తూ సంపూర్ణమైన ఆరోగ్య జీవనశైలికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి తన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడం మూలంగా మానసిక, శారీరక సమస్యలతో నిరంతరం బాధపడుతూ అనారోగ్యకరమైన జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో.. మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక, ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిని యోగ అని అన్నారు. యోగాకు కులం మతం ప్రాంతం జాతి లేదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని తెలిపారు. యావత్తు ప్రపంచానికి భారతదేశం అందించిన మహోన్నత సాధనం యోగ అని అన్నారు.

## ప్రతిఒక్కరూ యోగాను భాగంగా చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కళాశాలలో 11 వ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేశారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు,విద్యార్థులు యోగాను నిత్య జీవితంలో అనుసరించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.... యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవచ్చున్నారు .ప్రతి ఒక్కరూ దినచర్యలో యోగాను అలవాటుగా చేసుకోవాలి అని ఆకాంక్షించారు. యోగ అభ్యాసం ద్వారా విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా, మానసికంగా స్థిరతను పొందేలా చేయవచ్చును. అలాగే, చదువుపై దృష్టిని కేంద్రీకరించే సామర్థ్యం పెరుగుతుంది.యోగ అభ్యాసం విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు, ఏకాగ్రత పెంపుదలకు దోహదం చేస్తుంది.నిత్య జీవితంలో యోగా భాగం అయితే, విద్యార్థులు అభ్యాసం, అభివృద్ధిలో ముందంజలో ఉంటారన్నారు.యోగ సాధన ద్వారా విద్యార్థులు మెరుగైన ఆరోగ్యం, చురుకుదనం సాధించగలుగుతారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి గాయత్రి దేవి, మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యుఓ) లలిత కుమారి, యువజన సేవల శాఖ అధికారి ఖాసీం బెగ్, ఆయుష్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, ఎన్సిసి విద్యార్థులు, విద్యార్థి, విద్యార్థినులు సిబ్బంది, స్థానిక పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## యోగాతోనే మానవ మనుగడ

- ప్రపంచానికే దిక్సూచి మన యోగ
- జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్




**సిద్దిపేట జిల్లా, జూన్ 21 (సిరి న్యూస్)** యోగ తోనే మానవ మనుగడ సాధ్యమని ప్రపంచానికి దిక్సూచిగా మన యోగ నిలిచిందని జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ అనురాధలు తెలిపారు. సిద్దిపేటలో బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో కలెక్టర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో పోలీస్ కమిషనర్లు వేరువేరుగా యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందేశాత్మకంగా జరిగింది. ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో,వ్యాస మహర్షి యోగ సొసైటీ,జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ల నేతృత్వంలో జరిగిన వేడుకలో విభిన్న వర్గాల వారు ఉత్సాహంగా పాల్గొని యోగ విద్య పట్ల తమ ఆసక్తిని ప్రదర్శించారు. రాష్ట్ర అధ్యయన పరిషత్ సభ్యులు, ప్రముఖ యోగ గురువు, ఏషియన్ యోగాసన జడ్జ్ తోట సతీష్ ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రోటోకాల్ యోగ ఆసనాలు, ప్రాణాయామం లను అతిథులు, సాధకులచే చేయించారు. యోగాతో సంపూర్ణ వికాసం కలుగుతుందన్నారు. భారతీయ యోగ సంపద అద్భుతమని, ప్రపంచానికి మన యోగ దిక్సూచిగా వర్ధిల్లుతుందన్నారు. జిల్లాను ఆరోగ్య జిల్లాగా నిర్మించడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు యోగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని, రాబోయే యోగా దినోత్సవం మరింత అద్భుతంగా మలచడానికి అవసరమైన తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలన ఎంతో ముఖ్యం

- మాదకద్రవ్యం సమాజానికి చీడపురుగు
- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట జిల్లా, జూన్ 21 (సిరి న్యూస్)** మాదక ద్రవ్యాల నిర్మూలన ఎంతో ముఖ్యమని,మాదకద్రవ్యాల నిర్మూలనపై వారం రోజులపాటు ప్రణాళిక ప్రకారంగా యువతకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ కార్యచరణ పై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యం అనేది సమాజానికి ఒక చీడపురుగు లాంటిదని అన్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు యువత ఆకర్షితులవుతారు కాబట్టి ఉన్నత పాఠశాల విద్యా స్థాయి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, మెడికల్ తదితర విద్యాసంస్థలపై ప్రధానంగా ఫోకస్ పెడుతూ ఈనెల ఇరవై ఆరు తేదీ వరకు మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మాదకద్రవ్యాల నియంత్రణ అవేర్నెస్ కార్యక్రమాలలో భాగంగా ఒకరోజు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు వేరువేరుగా వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్స్ తదితర కాంపిటీషన్స్ నిర్వహించాలని, అన్ని విద్యా సంస్థలలో సమీప ప్రాంతాల పోలీస్, ఎక్సైజ్ మరియు విద్యాశాఖ అధికారులచే ఆయా విద్య సంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి విద్య సంస్థలో వాల్ పోస్టర్లు అంటించాలని, యువతను ఆకర్షించేలా మాదకద్రవ్యాల నియంత్రణపై యువకుల చేతనే స్లొగన్స్ రాయించాలని, చివరి రోజు విద్యార్థులతో జిల్లా కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ ర్యాలీని నిర్వహించి.. సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ,అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, అడిషనల్ డిఆర్డిఓ, విద్యా, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ళపై అపోహలు వద్దు

- రైతుకు రైతు భరోసా ఎంతో ముఖ్యం
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్

**సిద్ధిపేట జిల్లా, జూన్ 21 (సిరి న్యూస్)** ఇందిరమ్మ ఇళ్లపై అపోహలు వద్దని, కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. పట్టణ అధ్యక్షులు అత్తూ ఇమామ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసాను అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సిద్దిపేట పట్టణంలోని అన్ని వార్డు లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మెదక్ జిల్లా ఉమ్మడి మంత్రి వివేక్ కి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు పట్టా పత్రాలు తీసుకున్నప్పుడు వారి కళ్ళల్లో తెలియని ఆనందం కనిపించిందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రజలు నమ్మకం పెంచుకున్నారని ధీమా వ్యక్తం చేశారు. మాట ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి పోదని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని, మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దాస అంజయ్య, మార్క సతీష్, ముద్దం లక్ష్మి, సాకీ ఆనంద్, ఆలకుంట మహేందర్, రియాజుద్దీన్, నజ్జు, మధు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టాలి

- ఫుడ్ అండ్ న్యూట్రిషన్ ప్రశాంత్ రెడ్డి



**సిద్దిపేట జిల్లా,జూన్ 21 (సిరి న్యూస్)** పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు సమస్యలు రాకుండా చూసుకోవాలని ఫుడ్ ఇంజనీర్ అండ్ న్యూట్రిషన్ ప్రశాంత్ రెడ్డి చెరుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీస్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేయించుకోవాలని,తరచుగా బీపీ చెక్ చేసుకొని,బీపీ వల్ల హార్ట్ ఎటాక్, పెరాల్సిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ట్రెస్ ఒత్తిడి, మానసిక ఆందోళన, పని గంటల వల్ల శరీరం అలసిపోవడం తదితర వాటికి నివారణ మార్గంగా ప్రతిరోజు మెడిటేషన్, యోగా, వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, తప్పకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, విష్ణు ప్రసాద్, కార్తీక్, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన సిద్ధిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ

**సిద్ధిపేట జిల్లా, జూన్ 21 (సిరి న్యూస్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వేంకటస్వామిని సిద్దిపేట జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు డాక్టర్ సూర్య వర్మ కోరారు. సిద్దిపేట రాజకీయంపై చర్చించారు. ఇకపై సిదిపేట పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని,రానున్న రోజుల్లో లోకల్ బాడీ ఎలక్షన్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కలిపించాలని కోరారు ఆయనతో సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ జనరల్ సెక్రెటరీ దిలీప్, రూరల్ మండలం ఓబిసి సీల్ అధ్యక్షులు గరిపల్లి వెంకట్, చిన్నకోడూరు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్, అర్బన్ మండల్ అధ్యక్షులు ప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వరుణ్ తదితరులు పాల్గొన్నారు. మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించి, మంత్రి తండ్రిగారైన వెంకటస్వామి చిత్రపటాన్ని బహూకరించారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

- కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి

**సిద్ధిపేట జిల్లా, 21 (సిరి న్యూస్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదామని కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి కోరారు. అర్బన్ మండలంలోని బక్రీ చెప్యాల గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, నియోజవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట అర్బన్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామ శాఖ అధ్యక్షులతో ముఖ్య నాయకులతో కొలిమి బిక్షపతి సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి ఎలా వెళ్లాలి అనే దానిపై దిశా నిర్దేశం చేశారు. ప్రజల్లోకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు ఎలా తీసుకువెళ్లాలనే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బాబు, ముఖ్య నాయకులు దాస్ అంజన్న, మర్కసతీష్ గౌడ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ గారు, బొల్లు నరేష్, తోడెంగల నవీన్ ముదిరాజ్, శ్రావణ్ ముదిరాజ్, సడిమెల బాలయ్య, వెల్కటూర్ లింగం, శంకర్, బాకూర్ రవి, కొలిమి నారాయణ పలువురు పాల్గొన్నారు.



# జయశంకర్ చివరి శ్వాస వరకు తెలంగాణే లక్ష్యం



- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్
- మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘననివాళులి

**టేక్మాల్, జూన్ 21 (సిరి న్యూస్) :** తొలి మలి తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయ శంకర్ అలుపెరుగని పోరాటం చేశారాని చివరి శ్వాస వరకు తెలంగాణ లక్ష్యంగా పోరా డారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొని యాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ... తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర వెలకట్టలేనిదని, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యం లోనే తెలంగాణ సాధ్యమవుతుందని ఆయన గ్రహించారని ఆయన అన్నారు. జయశంకర్ భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయ సాధ నలను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిపించా రని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించేలా చేశారని ఆయన కొనియాడారు. ఆయన తెలంగాణ జాతిపితగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్ధయ్య, నారాయణఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్, చింతా రవి, సుబేదార్ సురేష్, నారాయణ, సాయిలు, శ్రీశైలం, రాజేందర్, దుర్గయ్య మతిన్, వసీం, యాదగిరి, వసంత్ నాయక్, యాదయ్య, రమేష్, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు ప్రారంభం



- ఇంటి నిర్మాణాలు ప్రారంభం
- రేవంత్ రెడ్డి సీఎం కావడం ప్రజల అదృష్టం
- కాంగ్రెస్ నాయకుడు సిద్ధిరాములు

**రామాయంపేట, జూన్ 21 (సిరి న్యూస్) :** సీఎం రేవంత్ రెడ్డి కావడం ప్రజల అదృష్ట మని కాంగ్రెస్ నాయకుడు మామిడి సిద్ధిరా ములు అన్నారు. శనివారం కోనాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లు లేని నిరుపేద లకు గొప్ప వరం అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సొంతింటి కల సహకారమైనందుకు ప్రభు త్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్, యూత్ అధ్యక్షులు మామిడి సతీష్, ప్రధాన కార్య దర్శి కరికిరాజు, సభ్యులు చాకలి భీమయ్య గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- మానవత్వం చాటుకున్న సంఘ సేవకుడు సందీప్



**రామయంపేట, జూన్ 21 (సిరి న్యూస్):** రామాయంపేటలో 6వ వార్డుకు చెందిన గాయంతి మల్లేశం (42) గత రెండు రోజుల క్రితం విద్యుత్ ఘాతంతో గాయాల పాలైన తర్వాత హైదరాబాదులోని హాస్పిటల్లో చికిత్స పొందుతూ గత రెండు రోజుల క్రితం మరణిం చడం జరిగింది. విషయం తెలుసుకున్న సంఘ సేవకుడు పుట్టి సందీప్ వారి యొక్క కుటుం బాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. పేదరికంలో ఉన్నటువంటి ఆ యొక్క కుటుం బానికి 5000 రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా సామాను అలాగే 50 కిలోల బియ్యాన్ని సహాయాన్ని అందించడం జరిగిం ది. మరణించిన గాయంతి మల్లేశం కి ఒక కూతురు ఇద్దరు కుమారులు అందులో ఒక కుమారునికి పోలియో వల్ల హ్యాండీక్యాప్ ఉండడం జరిగింది. వికలాంగుల పెన్షన్ దరఖాస్తు కోసము స్థానిక ప్రభుత్వాధికారు లతో అలాగే కాంగ్రెస్ నాయకులతో చర్చించి ఏదో విధంగా సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సందీప్ వెంట యువకులు గాయంతి శ్రీకాంత్, చెక్కినాల వంశీ ,మన్నె సాకేత్ తదితరులు పాల్గొనడం జరిగింది. అలాగే కూతురికి పాఠ్యాంశ పుష్తకాలను ఇప్పి స్తానని హామీ ఇవ్వడం జరిగింది



# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**మనోహరాబాద్, జూన్ 21 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాం క్షించారు. శనివారం మండలంలోని పాలాట గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠ శాలలో చదివే విద్యార్థులకు లలితా కన్స్ట్రక్షన్, నిర్మల్ గోల్డ్, నీలం సాయికుమార్ అండ్ టీం వారి సహకారంతో ఎంఈఓ మల్లేశంతో కలిసి నోటు పుస్తకాలను, ఇతర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరు పతిరెడ్డి, కొత్తపల్లి మధు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం




**మనోహరాబాద్, జూన్ 21 (సిరి న్యూస్):** యోగాతో నే ఆరోగ్యం అదుపులో ఉంటుందని మనోహరాబాద్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుల్తానా తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మనోహ రాబాద్ ఉన్నత పాఠశాలలో ఘనంగా యోగ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులచే యోగ ఆసనాలు చేయించారు. ప్రతిరోజు దినచర్యలో భాగంగా యోగ ఆసనాలు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవులపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎండీ యాదుల్

**కౌడిపల్లి,చ జూన్ 21 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని దేవులపల్లి గ్రామంలో శనివారం గ్రామంలో బీఆర్ఎస్ నూతన కమిటీని మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో గ్రామ నూతన అధ్య క్షుడిగా ఎం డీ యదుల్, ఉపాధ్యక్షులు గా ఎమ్ సంజీవులు, సెక్రటరీ బాబు ,కోశా ధికారి పోచగౌడ్, తలారి అంజయ్య వీరితోపాటు 16 మంది సభ్యులను ఎన్నుకు న్నారు.. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు ఎండీ యాదల్ మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువలతో ఘనంగా సత్కరించారు. ఎన్నికైన వారు పార్టీ సభ్యులకు అభినందనలు తెలియ జేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీ సీ జ్యోతిరాజు, సర్పంచ్ ప్రమీలసత్తయ్య, ఉప్ప సర్పంచ్ సాయగౌడ్, మాజీ సర్పంచ్ లు శివరాజ్, రవి, రంగయ్య నాయకులు అశోక్, మైబు, శ్రీను, మల్లేష్, యదుల్, సతీష్‌గౌడ్, మహేష్ పాల్గొన్నారు.



# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం


- చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి



**చేగుంట, జూన్ 21 (సిరి న్యూస్) :** 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంటలోని శ్రీ శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన యోగ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ప్రతిరోజు, ప్రతి ఒక్కరు, కచ్చితంగా యోగాను అభ్యసించాలని, ఆయన కోరారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మనిషిలోని 600 కండరాలు, 206 ఎముకలు, 72,000 నాడులతో పాటు, మానవ శరీరంలోని ప్రతి అవయవం ఉత్తేజం పొంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి వీలు ఉంటదని ఆయన అన్నారు. ప్రతి క్రీడకు కూడా మూలం యోగానే అని ఆయన అన్నారు. చిన్నప్పటి నుంచి యోగా చేయడం అలవాటు చేసుకునీ ఆచరిస్తే ఏ రోగాలు దరి చేరవని, అలాగే మనతోపాటు, మన ఇంట్లోని కుటుంబ సభ్యులందరితో యోగా చేసినట్టు చూడాలని, దాని ద్వారా సంపూర్ణ ఆరోగ్యమైన కుటుంబం, తయారవ్వడమే కాకుండా మంచి వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. అనంతరం మెదక్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణం గణేష్ రవికుమార్, మాట్లాడుతూ, యోగాకు ఆద్యుడు, పరమశివుడని, తరువాత మునులు, మహర్jషులు, దీనినీ ఆచరించే వారిని ఐదువేల సంవత్సరాల పూర్వం పతంజలి మహర్షి యోగాను ప్రపంచానికి అందించారని దానిలో భాగంగానే అష్టాంగ యోగానీ రచించాడని, దానిని ఎనిమిది భాగాలుగా చేసి, యమ, నియమ, ఆసన, ప్రత్యహార,ప్రాణాయామ, ధారణ, ధ్యాన, సమాధి నియమాలను, ఆచరించి ఇప్పుడున్న,మనకు అందించారని, అలాగే ఇప్పుడున్న కాలుష్య ప్రపంచంలో ప్రతిదీ కలుషితమైందని పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం, ఇలా అన్నీ కలసితమైనవి కాబట్టి కచ్చితంగా ప్రతిరోజు యోగాతో పాటు ప్రాణాయామం, షట్క్రియలు, ముద్రలు, చేయాలని ఆయన కోరారు. వీటిని రోజు ఆచరించడం వల్ల ఇప్పుడు వస్తున్న రోగాలు అయినటువంటి బిపి, షుగర్, క్యాన్సర్,నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పి, తలనొప్పి ,అజీర్తి,హస్తమా, లాంటి అనేక రోగాలకు యోగా దివ్య ఔషధమని ఆయన అన్నారు. మిగతా క్రీడల్లో కాకుండా యోగాకు పెద్దగా గ్రౌండ్ గాని, వస్తువులు గాని, అవసరం ఉండవని,మూడు గజాల అడ్డం, ఆరు గజాల పొడవు స్థలం ఉండి, గాలి, వెలుతురు, ఉన్న చోట సూర్యోదయం,వెలుగులో సాయంత్రం,సూర్యస్తమ సమయం,లో యోగ చేసుకోవడానికి చాలా అనువుగా ఉంటుందని, ఇప్పుడు యోగాను స్పోర్ట్స్ కోటాలో, చేర్చడం వల్ల ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులకు రెండు శాతం స్పోర్ట్స్ కోట కింద పనిచేస్తుందని ఆయన అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో,మెదక్ జిల్లా 27 సార్లు ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిందని,అలాగే ఇప్పుడున్న క్రీడాకారులు, ప్రతినిత్యం,చేగుంట లోని,శ్రీ కార్తవీర్యా,యోగాశ్రమంలో, ఉదయం,ఆరు గంటల నుంచి ఏడున్నర గంటల,వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దీనిని యోగ సాధకులు అందరూ సద్వినియోగం చేసుకొని,మళ్లీ మెదక్ జిల్లాకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చేగుంట ఎస్సై శ్రీ చైతన్యకుమార్ రెడ్డి, మండల విద్యాధికారి నీరజ, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ పీడీ శారద, మనోహర్, చాట్ల సంతోష్ ,పెంట గౌడ్,ప్రశాంత్, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, వంజరి రమేష్ ,రాములు, శంకర్, వెంకటేష్,సుభాష్, కటిక రమేష్, శేఖర్, ఆర్,ఎస్, ఎస్ వెంకటేష్, శివ, శ్రీ కృష్ణవేణి, రిషి, జిల్లా పరిషత్ హై స్కూల్ , విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు



**నర్సాపూర్, జూలై 21 (సిరి న్యూస్) :** నర్సాపూర్ మండల కొండాపూర్ కాగజ్ మద్దూర్, నత్నాయ పల్లి బీటీరోడ్డు చెడిపోయి గుంతలు కావడం తో ఆర్టీసీ బస్సు సౌకర్యం నిలిపివేశారని, శుక్రవారం గ్రామస్తులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు కాగజ్ మద్దూరు గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ నాయకులు భోగ శేఖర్ పాలు గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే సునితా రెడ్డి రోడ్డు rసమస్యను వివరించగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆర్.టీ.సీ.బస్ డిపో ఆర్.ఎం తో ఫోన్లో మాట్లాడడం జరిగింది ఆర్టీసీ,ఆర్.ఎం.గుంతలు వెయిట్ మిక్స్ పూడ్చి చేయించగలరని బస్సును పంపిస్తానని చెప్పడంతో ఇందుకుగాను ఎమ్మెల్యే స్పందించి తన సొంత నిధులతో శనివారం వెయిట్ మిక్స్ పంపి కొండాపూర్ నుండి షేర్ఖాన్ పల్లి వరకు రోడ్డు లో వున్న గుంతలను పూడ్చడం జరిగింది, కావున సకాలంలో స్పందించిన నర్సాపూర్ ఎమ్మెల్యే ఇక్కడి గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నత్నా యిపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ రాజు, కోడిప్యాక తాజా మాజీ సర్పంచ్ బాబు యాదవ్ నాయకులు అశోక్ గౌడ్, పట్లోల్ల మన్మథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# తూప్రాన్ గీతా స్కూల్‌లో అలరించిన ప్రదర్శనలు

- ఘనంగా యోగ దినోత్సవం

**మెదక్ టౌన్, 21 (సిరి న్యూస్) :** తూప్రాన్ పట్టణంలో గీతా స్కూల్ లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగాసనాలతో ప్రదర్శించిన నృత్యం అందరిని ఆకట్టుకుంది. పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. యోగా ను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రాచీన కాలం నుంచి ఎంతగానో మానవాళి మందగడకు ఉపయోగపడిందని గుర్తు చేశారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరు మనసును తన ఆధీనంలో ఉంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. యోగ డే సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెల్మకన్నలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

- యోగాతో సంపూర్ణ ఆరోగ్యం
- యోగా, సూర్య నమస్కారాలు, యోగా ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు, యువకులు మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్



**కౌడిపల్లి, జూన్ 21 (సిరి న్యూస్) :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయాలని సర్పంచ్ కాజీపేట రాజేందర్ సూచించారు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో మాజీ సర్పంచ్ కాజీపేట రాజేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గ్రామ యువకులు, మైదానంలో యోగ ఆసనాలు సూర్య నమస్కారాలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేసిన సూచనతో జూన్ 21ని 'అంతర్జాతీయ యోగా డే'గా ఐక్యరాజ్యసమితి 2015లో ప్రకటించిందని అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందడం. దీని మూలాలన్నీ భారత్‌లోనే ఉండడం, వేదకాలం నుంచే మన భారతదేశంలో యోగా ఉండడం, ఈ రోజును పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా 190కి పైగా దేశాల్లో కోట్లాది మంది యోగాను అనుసరించడం గర్వకారణం అని రాజేందర్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల పిడి చంద్ర శేఖర్, హాస్టల్ వార్డెన్ జయరాజ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, సబ్ హెల్త్ సెంటర్ డా,, శివ, హోమియో పతి డాక్టర్ లు హైమావతి , ప్రేమ్ కుమార్ లు, హాస్టల్ సిబ్బంది మల్లేశం, కామాటి వినోద్, వాచ్మెన్ సాయి చందర్, గ్రామయువకులు జాజాల వినోద్, తుడుం సామెల్, మహేష్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నర్సాపూర్, జూన్ 21 (సిరి న్యూస్) :** జూన్ 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ స్కూల్ కాంప్లెక్ పరిధిలో వివిధ పాఠశాలలో విద్యార్థులచే, ఉపాధ్యాయులు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కాగజ్ మద్దూరు ప్రాథమిక పాఠశాల సూర్య తండా పాఠశాలలో విద్యార్థులు యోగా సాధనలో చురుగ్గా పాల్గొన్నారు. గవర్నమెంట్ ప్రోటోకాల్ ప్రకారం విద్యార్థుల చేత సూక్ష్మప్రాణయమము, యోగా ఆసనాలు, ప్రాణాయామము మరియు ధ్యానం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం శశికళ ఎస్ జి టి రావు సి ఆర్ పి నర్సింహా చారి పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం ఇందిరమ్మ రాజ్యం




- ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సహకారం
- ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన
- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి
- మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

**కౌడిపల్లి, జూన్ 21 (సిరి న్యూస్) :** గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ,గ్రామాల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రతి పేదోడి ఇండ్ల కళ ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుతుందని నర్సాపూర్ తాలూకా ఇన్‌చార్జి రాజిరెడ్డి అన్నారు. శనివారం కౌడిపల్లి మండలం బీ.వెంకట పూర్, బుజరంపేట, ముత్రాజ్ పల్లి, రాజీపేట, వెంకట్రావుపేట,తునికి గ్రామాల్లో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కు భూమి పూజ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రోసిడింగ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అధికారం చేపట్టిన అనది కాలంలోనే ప్రజల మన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుంద న్నారు. ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో గతంలో మాదిరిగా అవకతవకలు లేకుండా ఈ ప్రభుత్వంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారంగా ఇళ్లలో నిర్మించుకోవాలన్నారు. దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని సూచించారు .వానాకాలం పంటలకు రైతు భరోసా రైతు ఖాతాలో జమవుతుందని అన్నారు. పెట్టుబడి సాయంగా ఈ రుణం ఎంతగానో రైతులకు మేలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడికలను సహకారం చేసే విధంగా గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. సిఎంఆర్ చెక్కుల పంపిణీ మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ₹ 3,57,000 రూపాయల చెక్కులను ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు రాజిరెడ్డి చెక్కులను అందజేశారు సీఎం సహాయనిది పేదోడికి ఓ వరం లాంటిదని అన్నారు.

**నల్ల పోచమ్మ దర్శించుకున్న ఆవుల :**

ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని శ్రీ తునికి నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు రాజేష్ విగ్నేష్ ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు పటేల్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, తునికి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, ఆలయ కమిటీ డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి ప్రభాకర్ చారి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,వీర గౌడ్, కోర్ర శీను నాయక్, లింగం గౌడ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్,రామాంజనేయులు, మాజీ ఆత్మ కమిటీ సభ్యులు రాజు మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్ , సోఫీ,మహేందర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం



- రోజుకు రెండు షిఫ్ట్ లలో డయాలసిస్
- డయాలసిస్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- సూపరింటెండెంట్ డాక్టర్ పావని

**నర్సాపూర్, జూన్ 21 (సిరి న్యూస్)** :డయాలసిస్ రోగులు డయాలసిస్ చేయించుకోవాలంటే హైదరాబాదుకి వెళ్లేవారు రోగులు వారానికి రెండు లేక మూడు సార్లు డయాలసిస్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రైవేట్ ఆసుపత్రులలో డయాలసిస్ కు 2000 నుండి 3000 రూపాయలు ఖర్చు అవుతుంది. రోగులకు అధిక భారం కావడంతో కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. పేద ప్రజలకు జిల్లాలో గవర్నమెంట్ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఆధునిక సదుపాయాలతో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. నర్సాపూరలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం వలన పేద రోగులకు ఎంతో మేలు జరుగుతుంది. గత సంవత్సరం నవంబర్ 24 తేదీన మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం ఐదు బెడ్ల తో నడుస్తుంది. రోజుకు రెండు షిఫ్ట్ లలో పది మంది రోగులకు డయాలసిస్ చేస్తున్నారు.ఇద్దరు డాక్టర్ల పర్యవేక్షణలో ముగ్గురు టెక్నీషియన్ తో ఈ డయాలసిస్ కేంద్రం నడుస్తుంది. ఇప్పటివరకు 18 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇంకా పేషెంట్లు పెరిగితే మరో 5 బెడ్లు పెంచుకోవడానికి అవకాశం ఉందని వైద్యులు అన్నారు.

**డయాలసిస్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

మొదటి షిఫ్ట్ ఉదయం 6 : 00 గంటల నుండి 10:00 గంటల వరకు రెండవ షిఫ్ట్

ఉదయం 10: 00 గంటల 2 : 00 వరకు ఒకప్పుడు డయాలసిస్ కోసం రోగులు హైదరాబాద్ కు వెళ్లేవారు ప్రైవేట్ హాస్పిటల్ కు ప్రయాణాలకు డబ్బులు ఖర్చులు చేసుకునే వారు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో రోగులకు వైద్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఉంది. రోగులు తిరిగినచో బెడ్ల ను పెంచుకునే సామర్థ్యం ఉన్నది. రోగులు డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పావని తెలియజేశారు.

# ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం

- అధిక ఫీజులు వసూలు చేయొద్దు
- ఎంఈఓ తారా సింగ్



**నర్సాపూర్, జూన్ 21 (సిరి న్యూస్) :**నర్సాపూర్ మండలంలో అన్ని ప్రవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో శనివారం ఎంఇఓ తారా సింగ్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంఇఓ మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ పాఠశాలలు అన్నింటికి రికగ్నిజేషన్ అన్ని తరగతులకు ఉండాలి.లేని ఎడల రెన్యువల్ వెంటనే చేసుకోవాలి. ప్రతి పాఠశాలలో తరగతి గదులు సక్రమంగా ఉండాలి మూత్రశాలలు , మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అధిక ఫీజులు వసూలు చేయకూడదని ప్రవేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలల సమయపాలన పాటించాలని పుస్తకాలకు అధికంగా వసూలు చేయకూడదని అర్హతగల ఉపాధ్యాయులతో తరగతులు చెప్పించాలని అదేశిండం జరిగింది.... ఈ సమావేశానికి ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కో ఆర్డినేటర్లు సుధాకర్ గౌడ్, డేటా ఆపరేటర్ డి రూప, సి ఆర్ పి ఎస్ భైరవరెడ్డి,సుజాత పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- యోగాసనాలు అలవర్చుకోండి
- సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండి
- ఎం. హేమలత
- జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్




**నర్సాపూర్, జూన్ 21 (సిరి న్యూస్) :** జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ న్యాయస్థానం ఆవరణలో యోగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు యోగాసనాలను యోగా గురువు సురేందర్ ద్వారా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం. హేమలత, జూనియర్ సివిల్ జడ్జ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వీరు యోగాసనాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలను అలవర్చుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు, ఆరోగ్యమే భాగ్యమన్నారు, చిన్ననాటి నుండి యోగాసనాలు అలవర్చుకొని శారీరక దారుణ్యాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సి.ఐ. జాన్ రెడ్డి,నర్సాపూర్ ఎస్సై బి. లింగం, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, చిలప్ చెడు ఎస్సై నర్సింలు, లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, సీనియర్ న్యాయవాది ఆర్. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాది కే.రాజు నాయక్, న్యాయవాది జె. రవి నాయక్, కోర్టు సూపర్డెంట్ జలీల్ అహ్మద్, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీస్ కోర్ట్ కానిస్టేబుల్స్, స్థానిక యువకులు, పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు





**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (సిరి న్యూస్):** అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ దర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ఇషా ఫౌండేషన్ నుండి సుమిట్ పాటిల్, డా. మోహిన హాజరై జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, ధ్యానం, శ్వాస పైన ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, తదితర ఆసనాలు చేయించడం జరిగిందన్నారు. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఈ రోజు ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. యోగా విజ్ఞానం శరీరం పైననే కాదు మనసు పైన కూడా పట్టు సాధించడం యోగా లక్ష్యం. స్వామి వివేకానంద వారు చెప్పినట్లు విరోచిత కార్యం తొణికసలాడె జీవకల, ఆశావాహ దృక్పథం, ఇవన్నీ శక్తి సాంకేతికాలు అన్నారు. జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూన్ 26 మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించునున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా పోవలీసు అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, డీటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాసరావ్, డియస్పీ లు సత్యయ్య గౌడ్, నరేందర్, సురేందర్ రెడ్డి, ఆర్.ఐ రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, ఇన్స్పెక్టవర్స్ రమేశ్, నాగేశ్వర్ రావ్, కిరణ్, రమేష్, సుమన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శారీరక మానసిక దృఢత్వానికి యోగ

- గుమ్మడిదల పారిశ్రామిక వాడలో యోగా దినోత్సవం



**గుమ్మడిదల, జూన్ 21 (సిరి న్యూస్) :** మెదడుకు కావలసిన ఆక్సిజన్ సరఫరా కావాలంటే మంచి శ్వాస ప్రక్రియ అవసరం అది యోగ వల్లనే సాధ్యమవుతుందని యోగా గురువులు నిరూపిస్తున్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గుమ్మడిదల మండలం తోపాటు పురపాలక సంఘంలో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం జరుపుకున్నారు. యోగ మన జీవితంలో ఒక భాగం కావాలని యోగా గురువు సరి రెడ్డి బిక్షపతి రెడ్డి అన్నారు. ప్రతిరోజు ఎన్నో పనులు ఉన్నా కొంత సమయం యోగా సాధన కు కేటాయించడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు దయ నందిన జీవితంలో మార్పు వస్తుందన్నారు. యోగ కేవలం శారీరక వ్యాయామం కంటే ఎక్కువ. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శరీరము మనసు మరియు ఆత్మ గొప్ప ప్రయోజనాలను పొందుతుందన్నారు. ఈ యోగ వల్ల వ్యక్తిగత జీవితము ఆరోగ్యంతో మరియు ప్రశాంతతత్వం జీవనశైలి మెరుగుపడటానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గ్రామాలలో ఉన్న ప్రజలకు కూడా యోగా అంటే తెలియజేయాలని ఉద్దేశంతో జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ఏర్పాటు చేశారని తెలిపారు. బొంతపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చేత యోగ ఆకారంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం అంజయ్య ఉపాధ్యాయులు టేకులపల్లి సునీత, అపర్ణ శారద, నిర్మల తదితరులు పాల్గొన్నారు

# కేతకిలో కేంద్ర ఐటీ అడిషనల్ డైరెక్టర్ పూజలు



**ఝరాసంగం, జూన్ 21 (సిరి న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయానికి శనివారం కేంద్ర ప్రభుత్వ ఐటీ అడిషనల్ డైరెక్టర్ సంతోష్ కుమార్ పాండే, హెచ్ ఓడీ ప్రదీప్, అనూప్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పూలమాల శాలువాతో సన్మానించారు. వారికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తహాశీల్దార్ తిరుమల రావు, రెవెన్యూ, ఉన్నారు.

# యువతి అదృశ్యం

**నర్సాపూర్, జూన్ 21 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో నివాసం ఉంటున్న ఎండీ జావిద్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు అతను రెండో కూతురు పరియా సుల్తానా 19 శుక్రవారం రాత్రి సమయంలో ఇంట్లో నుండి అదృశ్యం అయింది వివరాల్లోకి వెళితే జావిద్ ఇతనికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు మొదటి కూతురు వివాహం అయింది రెండవ కూతురు పరియా సుల్తానా శుక్రవారం రోజు రాత్రి సభ్యులులు నిద్రపోయారు ఉదయం 4:30 సమయంలో పర్యా సుల్తానా అమ్మ ఫోన్ చార్జింగ్ పెడదామని మేల్కొనగా కూతురును కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికిన బంధువులకు ఫోన్ చేసి తెలుసుకో ఎక్కడ కూడా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు తన తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై లింగం తెలిపారు

# అంగన్‌వాడీ కేంద్రంలో యోగా డే

- యోగాతో ఆరోగ్యం మేలు ఐసీడీసీ సూపర్‌వైజర్ లక్ష్మి



**కౌడిపల్లి, జూన్ 21 (సిరి న్యూస్) :** యోగాతో ఆరోగ్యం మేలు అవుతుందని చిన్ననాటి నుండే యోగాను అలవాటు చేసుకోవాలని ఐసిడిఎస్ రాయిలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మీ సూచించారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి చిన్నారులతో యోగా డేను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ లక్ష్మి హాజరై చిన్నారులతో కలిసి యోగ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ చిన్ననాటి నుండి జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు అంగన్వాడీ ఆయా చిన్నారులు పాల్గొన్నారు..

# ఏకరూప దుస్తుల పంపిణీలో ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ రోడ్ లో గల కేజీబీవీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుంది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యం జరగడం పట్ల కలెక్టర్ ఎంఈఓ శంకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి కావాలని ఎంఈఓ ను ఆదేశించారు. పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఊర్మిళ, స్పెషల్ ఆఫీసర్. లలిత,లకు షోకాసు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ




**పటాన్ చెరు, జూన్ 21 (సిరి న్యూస్) :** 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్బంగా శనివారం పటాన్ చెరు పట్టణం మైత్రి గ్రౌండ్ లో స్థానిక పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యోగ వేడుకలలో ప్రజల తోటి డక్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డి.ఎస్.పి ప్రభాకర్, పటాన్ చెరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్ట్ గుర్రం వినాయక రెడ్డి డివిజన్ పోలీసులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రభాకర్ మాట్లాడుతూ... ఈ నెల 21 వ తేది నుండి 26 తేది వరకు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో శాఖ వారు నిర్వహించే వారోత్సవాలలో భాగంగా యాంటి డ్రగ్స్ నివారణ గురించి ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందులో బాగంగా పటాన్ చెరువు లో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్ చెరు డి.ఎస్.పి ప్రభాకర్ నార్కోటిక్ డ్రగ్ నివారణ గురించి మాట్లాడుతూ డ్రగ్స్ వాడరాదని అన్నారు. అలాగే ఎవరు కూడా డ్రగ్స్ కలిగి ఉండకూడదని చెప్పారు. ఈ డ్రగ్స్ రవాణా చేసినా చట్ట రిత్యా నేరమని చెప్పారు. అలాగే డ్రగ్స్ సంబందించి ఏమైనా సమాచారం తెలిసిన దాని గురించి వెంటనే టి జి ఏ ఎన్ బి టోల్ ఫ్రీ నెంబర్ అయిన 1908 కి లేదా 8712656777 కి లేదా 100 కి సమాచారం అందించాలని తెలిపారు. అలాగే తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్టంగా తీర్చిదిద్దుటకు ఈ సదస్సులో పాల్గొన్నవారు అందరు సహకరించాలని, యాంటీ నార్కోటిక్ డ్రగ్ లో బాగాస్వామ్యులు కావాలని, పటాన్ చెరు తెలుపుతు ఈ సదస్సులో పాల్గొన్న వ్యక్తుల తో మత్తు పదార్థాలు వాడరాదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో సుమారుగా 3,000 మంది ప్రజలు హాజరు అయ్యారు.

# సాంకేతిక సహకారం అందించడానికి సిద్ధం



- కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
- అదనపు డైరెక్టర్ డాక్టర్ సంతోష్ కుమార్ పాండే
- బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న అదనపు డైరెక్టర్

**గుమ్మడిదల, జూన్ 21 (సిరి న్యూస్) :** ఆలయ అభివృద్ధికి అవసరమైతే సాంకేతిక సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ సంతోష్ కుమార్ పాండే అన్నారు. శనివారం గుమ్మడిదల పురపాలక సంఘంలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరభద్ర స్వామి గర్భగుడిలో పూజలు చేసిన భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం అతి ప్రాచీనత కలిగిన దేవస్థానంగా గుర్తించబడుతోంది. ఇక్కడి ఆధ్యాత్మిక వైభవం నాకు ఎంతో ప్రశాంతతను కలిగించింది. ఇలాంటి పుణ్యక్షేత్రాలను డిజిటల్ ప్లాట్ఫ ారమల ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడంపై మనం కృషి చేయాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైతే మేం సాంకేతిక సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆలయ పరిసరాల్లోని శుభ్రత, పర్యావరణ సౌందర్యాన్ని ప్రశంసించిన ఆయన, పర్యాటక అభివృద్ధి క్రమంలో ఈ దేవస్థానానికి మరింత గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పరమేశం, ఆలయ సిబ్బంది సోమయ్య, ధర్మకర్తలు భాస్కర్ గౌడ్, అశోక్, శివ నాగులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి సెంట్రల్ జైలు తనిఖీ



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (సిరి న్యూస్)** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర ఆధ్వర్యంలో సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా జడ్జి జి. భవాని చంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్కి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. జిల్లా జడ్జి ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది. ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా జడ్జి జి.భవాని చంద్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, జైలు సూపరింటెండెంట్ కాలా సాగర్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాదిరాబాద్ స్కూల్‌లో యోగా వేడుకలు

**వట్ పల్లి, జూన్ 21 (సిరి న్యూస్):** వట్ పల్లి మండల పరిధిలోని ఖాదీరాబాద్ ప్రాథమిక పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఏ. కవిత కుమారి, టీచర్లు శ్రీనివాస్, అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

- సదాశివపేట బాలికల ప్రాథమిక పాఠశాలలో ఆర్వో ప్లాంట్, ఆధునిక తరగతులను
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్, ఆధునికీకరించిన తరగతి గదులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భముగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ బడి బయట పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్ నిధులు సామాజిక ప్రయోజనాల కోసం వినియోగించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి కి పారిశ్రామిక వేత్తలు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భముగా వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్, తవక్కం అనే స్వచ్ఛంద సంస్థలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైనట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వెల్లడించారు. వారి కృషి హర్షనీయమని ఆమె పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిధులను సమర్ధవంతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపడతాయని అన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారమ్స్, డిజిటల్ విద్యాబోధన, పాఠశాలకు కావలసిన వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాధికారి శంకర్ , తహసీల్దార్, వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్, తవక్కం సంస్థల ప్రతినిధులు కృష్ణకుమార్ సురేష్ , దినేష్ బాబు , కె.దుర్గా ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రొ, జయశంకర్ వర్ధంతి

**సంగారెడ్డి, జూన్ 21 (సిరి న్యూస్) :** తెలంగాణ ఉద్యమ కర్త ప్రో.జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఈ రోజు టిఎస్ఎస్ సిసిడిసి(ఎస్సి కార్పొరేషన్)మాజీ చెర్మెన్ వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించడం జరిగింది. శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి,విఠల్ రెడ్డి, బాల్ రాజ్,సి.యం.అశోక్ రెడ్డి, బి.విఠల్, శికారి శ్రీనివాస్, పెంటన్న, ఇమ్రాన్, జగన్, పవన్,దిలీప్,శ్రీనివాస్, శ్యాంసన్ పాల్గొన్నారు..



# జులై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేయాలి



- రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**హత్నూర, జూన్ 21 (సిరి న్యూస్)** పద్మశ్రీ మందకృష్ణ మాదిగా పిలుపులో భాగంగా హత్నూర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ కూడలి, మంగాపూర్ లో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ గ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె కోసం భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామారావు శ్రీనివాస్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జులై 7 న 31 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గత 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటంతో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం అని ఇట్టి వర్గీకరణ ఫలాలు 59 షెడ్యూల్ కులాలకు సమాన వాట దక్కిందనీ ఇంతటి సుదీర్ఘ పోరాటం దక్కిన ఫలాలు ఎమ్మార్పీఎస్ ఉద్యమం వల్ల విజయం సాధించాం. సమాజంలో ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాలకు సంబంధించిన సమాజంతో గ్రామాల్లో సభలు నిర్వహించాలని, జెండా ఆవిష్కరణ చేయాలని ఉద్యమానికి సహకరించినటువంటి అన్నివర్గాల వారికి కృతజ్ఞతగా సన్మానాలు చేయాలని, ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధగల్ల వీరయ్య , నల్లోల్ల మొగులయ్య , గంధగల్ల ప్రసాద్ ,నల్లల ప్రవీణ్ కుమార్ ,మచ్చుకోరి మల్లేష్ , దప్పు సత్యం ,కొండని వెంకట్ ,మంగాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ , ఎమ్మార్పీఎస్ దౌల్తాబాద్ గ్రామ అధ్యక్షుడు చిల్పాటి ఎల్లయ్య ,రాజశేఖర్ , యదగిరి పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్



**గుమ్మడిదల, జూన్ 21 (సిరి న్యూస్):** ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. శనివారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్, నల్లవల్లి గ్రామాలలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ అందించే పథకాలను పొందాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు నేరుగా రైతులకు చేరుతాయన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలు మరియు సేవలను పొందేందుకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా రైతులు సబ్సిడీలు రుణాలు పొందడానికి సహాయపడుతుందని తెలిపారు. ప్రతిరోజు ఒక్కో గ్రామం వెళ్లి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి జి. నికిత, ఎస్. ప్రణవి పాల్గొన్నారు

# పరేక్ ప్లాస్ట్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

- కార్మిక శాఖ అధికారుల సమక్షంలో కుదిరిన వేతన ఒప్పందం
- పరిశ్రమ యూనియన్ గౌరవ అధ్యక్షులు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జూన్ 21 (సిరీ న్యూస్)** :పటాన్ చెరువు పరిధి లోని పరేక్ ప్లాస్ట్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయడం జరిగిందని పరేక్ ప్లాస్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి లోని కార్మిక శాఖ కార్యాలయంలో డీసీఎల్ రవీందర్ రెడ్డి సమక్షంలో పరిశ్రమ యాజమాన్యం తరపున సమీర్ కులకర్ణి, కార్మిక సంఘం తరపున యూనియన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ల మధ్య వేతన ఒప్పందంపై చర్చలు జరిగాయని తెలిపారు. మెరుగైన వేతన ఒప్పందం అందిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. వేతన ఒప్పందంలో ప్రధానంగా.. రాబోయే మూడు సంవత్సరాలకు గాను ప్రస్తుతం అందుకుంటున్నా వేతనానికి అదనంగా ప్రతి కార్మికుడు రాబోయే మూడు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 4000 రూపాయల చొప్పున మొత్తం 12,000 వేల వేతనం జరిగిందని తెలిపారు. ప్రతి దసరా పండగకి 2500 రూపాయల యాన్యువల్ డే గిఫ్ట్ తో పాటు, బోనస్, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. తమ సంఘంపై కార్మికుల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వేతన ఒప్పందం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్మిక సంఘం ప్రతినిధులు సతీష్, బాల రాజు, రాజు, మంగ రావు, వినోద్, సత్యనారాయణ, శ్రీకాంత్, బాల్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి కూడు గూడు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం

- ఖేడ్ ఎమ్మెల్యే డా, సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జూన్ 21 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ మండల పరిధిలోని గంగాపూర్.ర్యకల్ గ్రామంలో శనివారం పేదవాడికి కూడు గూడు అన్న నినాదంతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారినీ గుర్తించి ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్న మన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు తినడానికి సన్న బియ్యం ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన దౌర్భాగ్య చేతకాని మాజీ ఎమ్మెల్యే వారి సొంత గ్రామంలోనే ఎంతో మంది నీరు పేదలు ఉన్న వారికి ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అంతే కాకుండా వారికి ఏ రోజు కూడా ఆదుకున్న పాపాన పోలేదన్నారు. కానీ మా ప్రభుత్వం ఆయంలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదవారి కలను నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకి 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా మరో 1000 ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. ఇంకా గ్రామాల్లో అర్హులైన పేదలు ఎవరైనా ఉంటే ఇల్లు రాలేదని నిరాశ చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల మధ్యాహ్న భోజనం ఎలా ఉందని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్నీ తనిఖీ చేసి అంగన్వాడి బిల్డింగ్ అద్దె భవనంలో కొనసాగుతోందని అంగన్వాడి టీచర్ తెలపగా తప్పకుండా సొంత బిల్డింగ్ నీ ఏర్పాటు చేసే విధంగా చూస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ,గంగాపూర్, ర్యకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం



**రాయికోడ్, జూన్ 21 (సిరి న్యూస్):** యోగాతో మంచి ఆరోగ్యం, ప్రశాంతత ఉంటుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకుని శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్చల్ లో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ ఆసనాలు చేపట్టి యోగ ఉపయోగం గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నర్సిములు, ఉపాధ్యాయ సిబ్బంది, డాక్టర్ ఆశలత ఎం.ఎల్.పి.హెచ్ లు యోగా నిర్వహించారు.

# ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**గుమ్మడిదల, జూన్ 21 (సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘంలోని ప్రాథమిక పాఠశాలలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు చెన్నపురం వంశీ, రమేష్ మరియు సాయి చరణ్ పాల్గొని విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ యోగ శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుందని విద్యార్థులకు తెలియజేశారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వలన యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని ప్రపంచ వ్యాప్తంగా సుమారు 193 దేశాల్లో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం అని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు సబితా, పూజిత, ఆనంద్ మరియు నాగరాజు ఫౌండేషన్ సభ్యులు నవీన్ సాగర్, రాము, పాండు తదితరులు పాల్గొన్నారు

# శారీరక మానసిక దృఢత్వానికి యోగా తప్పనిసరి

- సీఐ రేణుక రెడ్డి



**పెద్దశంకరంపేట్, జూన్ 21 (సిరి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ రేణుక రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు వేశారు. యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని, క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గం ఎస్సై శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# నారాయణఖేడ్ నుండి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సు

**నారాయణఖేడ్, జూన్ 21 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ ప్రాంత భక్తుల సౌలభ్యం కోసం త్రివేణి సంగమమైన కాళేశ్వరం పుణ్య క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని స్థానిక ఆర్టీసీ డిఎం మల్లేష్యయ్య తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరానికి నడపనున్న ప్రత్యేక బస్సుల్లో 36 గంటల పాటు

ప్రయాణించి వేములవాడ, కొండగట్టు, ధర్మపురి,కాళేశ్వరం, రామగుండం, మిడ్ మానేరు డ్యాం, వరంగల్, సిద్దిపేట, మెదక్, ఏడుపాయల పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు అన్నారు. ఒక్కొక్కరు ఎక్స్ప్రెస్ బస్సులో ప్రయాణించడానికి రూ. 1400 డీలక్స్ బస్సులో రూ. 1600 చెల్లించి టికెట్లు పొందాలన్నారు. ఈనెల 27న శుక్రవారం ఉదయం 8 గంటలకు ఒక బస్సులు బయలుదేరుతాయని తిరిగి 28న నారాయణఖేడ్ చేరుకుంటాయని అన్నారు. అందువల్ల ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. పూర్తి వివరాల కోసం 9959223170. 9441071134..967667703 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



# పటాన్ చెరులో పెద్ద ఎత్తున మద్యం పట్టివేత



**పటాన్ చెరు, జూన్ 21 సిరి న్యూస్) :** పటాన్ చెరువు ముత్తంగి గేటు వద్ద హర్యానా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పటాన్ చెరు ఎక్సైజ్ అధికారులు పెద్ద మొత్తంలో పట్టుకున్నారు. పట్టుబడిన మద్యం విదేశీ మద్యమా..? నకిలీ మద్యమా అనేది తెలుసుకునేందుకు కెమికల్ నాన్ సైన్స్ ల్యాబ్ కు పంపి తేల్చనున్నారు. మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హరికిషన్ మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. నవీన్ కుమార్, పాట్లావత్ ఈట్యా నాయక్, మహేంద్ర ఎక్స్ యు వి 500 వాహనం బీదర్ నుంచి వస్తుండగా ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేపట్టగా మద్యం బాటిళ్ల కాటన్లు పట్టుబడ్డాయి. హర్యానా నుంచి తెస్తున్న 34 కాటన్ లలో 408 బాటిళ్ల మద్యం, ఒక వాహనం స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మద్యం బాటిళ్లకు ఉండాల్సిన లేబుల్స్, స్టిక్కర్ లేవని, హర్యానాలో తక్కువ ధరకు కొని ఇక్కడి మద్యం ధరకు మరింత తక్కువగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారన్నారని చెప్పారు. ఈ మద్యం విదేశీ మద్యమా..? నకిలీ మద్యమా అనేది ఇంకా తేలాల్సి ఉందన్నారు. పట్టుబడిన మద్యం విలువ రూ. 5 లక్షల 75 వేల విలువ ఉంటుందన్నారు.

# అర్హులైన రైతుకు రైతు భరోసా అందేలా కృషి

- కాట శ్రీనివాస్ గౌడ్
- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనరసింహకు వినతి



**అమీన్ పూర్, జూన్ 21 (సిరిన్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గంలో సుమారు 22,000 మంది అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు జమ కాకపోవడం సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహకు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకొని తమ జీవనం సాగిస్తున్న రైతులకు రైతు భరోసా నిధులు రాకపోవడం చాలా బాధాకరం, నియోజకవర్గంలో 22,000 మంది రైతులు, 43 వేల ఎకరాలకు భూమిని సాగు చేస్తున్నారు వీరికి నిధులు రాకపోవడం వలన విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి, ఈ సమస్యపై వ్యవసాయ మంత్రి, జిల్లా మంత్రి కూడ సానుకూలంగా స్పందించారని, అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా వచ్చేలా కృషి చేస్తానని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా నిధులు అందే వరకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో రైతుల పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# పటేల్ గూడాలో ప్రపంచ యోగ దినోత్సవం

**అమీన్ పూర్, జూన్ 21 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామంలో ప్రపంచ యోగ దినోత్సవం బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మునిసిపల్ పరిధిలోని వివిధ కాలనీ నాయకులు ప్రజలు పాల్గొని యోగాసనాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ యోగ ప్రతి మనిషి దైనందిక జీవనంలో ఒక భాగం కావాలని, మానసిక, శారీరక, ఏకాగ్రతకు యోగ ఎంతో దోహదపడుతుందని, ఈ దైనందన జీవనంలో మనిషిని ఎన్నో రోగాల బారి నుండి యోగ రక్షిస్తుందని ప్రతి ఒక్కరూ యోగ ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మోహన్ ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు పంద్యాల శ్రీనివాస్ రెడ్డి, అశోక్, హనుమంత్ రెడ్డి, విష్ణు, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**అమీన్ పూర్, జూన్21 (సిరిన్యూస్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిణి యోగా అని అన్నారు, ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒక భాగం కావాలని, ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన జీవనశైలికి యోగ మంచి సాధనమని అన్నారు, యావత్ ప్రపంచానికి యోగ విశిష్టత, ప్రాముఖ్యాన్ని నలుమూలల చాటిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోది ది అని కొనియాడారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.